


# మిథ్యా బింబం

—కాటూరి శ్రీమూర్తి, భానుమూర్తి

ఈ ఆపరేషన్లొచ్చాక రెండో పెళ్ళి సమ్మంధాలు చేసుకునేవారు పెళ్ళికి ముందు మీరు ఆపరేషన్ చేయించుకున్నారా అని వాకబు చేసుకోడం ఉభయత్రా అన్నిందాలా మంచిది. ఎందుకు మంచిదో కథ చదివి గ్రహించండి.

రామచంద్రం మరో పెళ్ళి చేసుకోడనే అందరూ అనుకున్నారు.

అన్నాళ్ళు కాపురంచేసి, ఇద్దరు పిల్లల తల్లి అయిన తర్వాత ఆ ఇంట్లో చీకటిని వదిలి వెళ్ళిపోయిన సులోచన అంటే అతనికి ఆరో ప్రాణమని తెలిసిన వాళ్ళందరూ అతనిమీద జాలిపడ్డారు.

ఐనా, రామచంద్రం ముప్పై ఐదేళ్ళకే వృద్ధుడెలా అవుతాడని?!

ఉన్న వయసుకన్న చిన్నవాడుగ కన్పించడంవల్ల, కొందరతన్ని ఆత్మీయంగా, యిలా మందలించారు.

"చూడు – యిద్దరు పిల్లలతో, ఆఫీసుతో నీకు కుదరదు. పోనీ, ఏ అవ్వనో ఆయానో తెచ్చి పెట్టుకున్నా, పిల్లలకి తల్లి లేని లోటు పెద్దదైపోతుంది కనుక, కాస్త మంచి పిల్లని ఎంచుకుని చేసుకోవటం మంచిది!"

రామచంద్రం విన్నాడు.

వినలేదు!

నిజానికి వినిపించుకోలేదు.

చాలా రోజులు యిలా గడిచిపోయాయి.

మొదట్లో, కొన్నాళ్ళు సెలవు పెట్టి ఇంటిపట్టునే వుండి పిల్లల్ని చూసుకున్నాడు.

కీడులో మేలు. చదువుకున్న రోజుల్లో పట్టుబడిన పాక ప్రావీణ్యం అతన్ని చాలా ఆదుకుంది.

పిల్లలు అతన్ని చాలా వేధించారు.

వాళ్ళని సముదాయించడానికే అతని వున్న సహనమంతా ఖర్చయింది.

ప్రపంచమంతా అదమరచి నిద్రపోతుంటే – అతని కళ్ళు చీకటిలో శోధనగా చూసేవి. వెన్నెల మంటల్లో తను కాలిపోకుండా కిటికీలు మూసేసి గది చీకటిమయం చేసుకునేవాడు.

ఆ చీకట్లో – గ్రుడ్డివాడు అంతర్చక్షువుతో లోకాన్ని చూసినట్లు, అతను గతాన్ని చూసేవాడు.

భగవంతుడు మనిషికి జ్ఞాపకశక్తి నిచ్చి మరీ కక్ష తీర్చుకున్నాడనుకునేవాడు చివరికి బాధగా.

బలవంతంగా కళ్ళుమూసుకుంటే పిచ్చి కలలు....

తన శవాన్ని చూసి తనే ఏడుస్తున్నట్లు.

ఎడారిలో దిక్కులు చూస్తూ నిలబడ్డట్లు.

కొండ అంచున నిలబడి, క్రింద సుళ్ళు తిరుగుతున్న నదిలో నోళ్ళు తెరుచుకుని మోరలెత్తిన మొసళ్ళకేసి భీతిగా చూస్తున్నట్లు.

తగలడిపోతున్న ఇంట్లో పక్షవాతంతో మంచంమీద నుంచి కదల్లేక, నోరు పెగలక నిస్సహాయంగా ఉన్నట్లు....

—మెల్లగా నిద్రమాత్రలు అలవాటు చేసుకున్నాడు.

సెలవు పూర్తి కావొచ్చింది.


పిల్లల సంగతేమిటి?

వాళ్ళనెవరు కనిపెట్టుకుని ఉంటారు?

తనని ఆదుకోగల ఆత్మబంధువులెవరూ లేరే!

"ఆయా"ని పెట్టుకోవచ్చుగానీ, వాళ్ళు సరిగా చూస్తారా? ఎందుకు చూస్తారు.

## సాలార్‌జంగ్ మ్యూజియం విశేషాలు



# చక్రవర్తి పర్మిట్టుతో చేసిన టేబులు

వ్రాసుకునే బల్లా, కూర్చునే కుర్చీ, పడుకునే మంచమూ- యివి కూడా కళలా? వీటికి కూడా ఆదరణా?

కాదా మరి? ఉదాహరణకు పై ఫొటోలోని టేబుల్నే తీసుకుందాం. దీని విలువ ఎంతో తెలుసా? దాదాపు వంద సంవత్సరాల క్రితమే 72.775 ఫ్రెంచి లీవర్లు. దీన్ని చేయటానికి స్వయంగా ఫ్రెంచి చక్రవర్తి- మూడవ నెపోలియన్ (1808-73) అనుమతి యివ్వాల్సి వచ్చింది.

ఇంతకీ ఎవరి మేజా యిది? ఫ్రెంచి దేశపు సమ్రాట్టు (1710-74) 15వ లూయీగారి సొంత బల్లకు పర్మిట్టుతో తయారుకాబడ్డ రెండు ప్రతిరూపాల్లో ఒకటి సాలార్‌జంగ్ మ్యూజియానిది. రెండోది లండన్‌లో వాలస్ వస్తు సంచయంలో వుంది. చక్రవర్తిగారి అసలు టేబుల్ పారిస్‌లో వుంది.

15వ లూయీ కళాభిమాని. అతని భార్య మేడమ్ పంపాదౌర్‌కు కళలను పోషించడం సరదా. ఫర్నిచర్ చెయ్యటం ఒక కళగా అభిమానించి వారి సొంత భవనం "గోబిలిన్సు"లో పనివాళ్ళకు యిళ్ళు ఏర్పరచి మంచి మంచి సామాన్లు చేయించుకునేవారు.

రాజుగారి వడ్రంగి ఓబీన్ (Oeben) దీన్ని 1760 లో తయారు చేయటం మొదలెట్టి పూర్తిచేయకుండానే చనిపోయాడు. **అతని శిష్యుడూ, అతని భార్యకు రెండవ** భర్తా అయిన రీజనర్ అనే ఇంకొక కళాకారుడు 1769 లో దీన్ని పూర్తి చేసి లూయీ చక్రవర్తికి ఇచ్చాడు. అంటే ఒక టేబుల్ చెయ్యటానికి తొమ్మిది సంవత్సరాలు పట్టిందన్న మాట! అంతే కాదు. అధికార పత్రాల్లో ఈ మేజాని గురించి 40 లైన్లు నింపారట.

చూసిన వాళ్ళందరూ చాలా మెచ్చుకున్నారు చేయితిరిగిన పనివాళ్ళెందరో దాన్ని నకలు చేయటానికి రాజభవనానికి పర్మిషన్ కోసం తిరిగి, విఫలులయ్యారు. వంద సంవత్సరాల తర్వాత యింకో రాజు— మూడవ నెపోలియన్— ఇద్దరికి మాత్రం అనుమతి ఇచ్చాడు ఒక షరతుతో. చేతితో బల్లని ముట్టుకూడదు. దాసన్ అనే కళాకారుడు కాపీ చేసిన బల్ల లండన్‌లో వుంది. సాలార్‌జంగ్ మ్యూజియంలో వున్న టేబుల్ని బ్యూర్డలీ (Beurdely) అనే అతను నిర్మించాడు.

అనేక రకాలైన ఖరీదైన చెక్కలెన్నో అద్భుతంగా వాడి ఈ బల్లను చేశారు. దీనికున్న అలంకరణలన్నీ బంగారపు పూత వున్న పోతపోసిన కంచువి. ఈ టేబులోని అలంకరణలు చూస్తుంటే అకస్మాత్తుగా ఆగిపోయిన అలలూ, వొయ్యారంగా వొంపులతో సాగిపోతూన్న లతలూ, ఆకుల మృదుత్వం, ముత్యపు చిప్పల సింగారం జ్ఞప్తికి వస్తుంది చూసేవాళ్ళకు.

—బి. కోటయ్య

ధనికుల ఇళ్ళలో అయితే, వాళ్ళ డబ్బు వినియోగం గనుక చూస్తారు.

తనవల్ల నేం అవుతుంది?

పోనీ- పెళ్ళి చేసుకుంటే....

సులోచన స్మృతి బరువుగా కదిలింది.

ఎందరు చేసుకోవడంలేదు.

చేసుకుంటేనే కొన్ని సమస్యలు తీరతాయేమో.

రెండో పెళ్ళి – తనకి రెండో పెళ్ళి!

జీవితంలో 'అరుసుళ్ళు' వేయాల్సి వుంటుందని తెలిస్తే పెళ్ళే చేసుకునే వాడు కాదేమో!

ఎవరు చెప్పగలరిలాంటివి?

జ్యోతిష్కులు చెప్పగలరేమో!

వాళ్ళు చెప్పినవన్నీ జరుగుతాయా?

'అష్టగ్రహకూటమి' ఎందుకురాలేదు?

రాదు—

వాళ్ళకి 'పార్వతీదేవి' శాపం కథ, పోరాటాల్లో నుండే కవచ రక్షణనిస్తుంది!

అందువల్ల అపఖ్యాతి రాదు!

ఒకవేళ పెళ్ళి చేసుకుంటే ఎలాంటి అమ్మాయి వస్తుందో!

ఏ ఆడపిల్లల తండ్రో కట్నాలు పొయ్యలేక కూతురికి నచ్చచెబుతాడు, వేదాంతం వల్లిస్తాడు. "చూడు తల్లీ మనం కర్మానుబద్ధులం. ఏదీ స్థిరం. శాశ్వతం కాదు. పెళ్ళిళ్ళు దేహానికే గానీ ఆత్మలకు కాదు. జీవన వ్యాపారం ముగించి, మన దారిన మనం వెళ్ళిపోవల్సిన వాళ్ళమే."

ఆ పిల్ల కలలన్నీ రంగులు కోల్పోయి, దివిలో విహరించిన ఆశలన్నీ కూలిపోయి, తండ్రి వేదన చూడలేక "నీ ఇష్టం నాన్నా!" అంటూ తన ఇష్టాన్ని హత్య చేస్తుంది.

ఆ పిల్ల నిర్జీవ ప్రతిమలా కాపురానికొస్తుంది.

కళలేని మొహం, వెలుగులేని కళ్ళు- ఆ క్రొత్త పెళ్ళికూతురు ఈ పాత మొగుడు ముందు బలి పశువులా తల వంచుకు నిలబడుతుంది.

రామచంద్రానికి ఒక్క సంగతి అర్థమయింది.

శ్రీరామచంద్రుడు ఏకపత్నీ వ్రతం ఎందుకు ఆచరించాడో, లోకానికది ఎందుకు ఆదర్శంగా చూపాడో!

ఇంకో సంగతి కూడా అర్థమయింది.

కఠోరనియమాలు, ఆదర్శాలు, ఆచరణలో ఎంతటి గుదిబండలవుతాయన్నది!

శ్రీరామచంద్రుడు చక్రవర్తి - అవతార పురుషుడు.

ఆయనకి వంటచేసి పిల్లలకి తినిపించాల్సిన అవసరం, సెలవు కాగానే ఆఫీసులో హాజరు కావాల్సిన పరిస్థితీ లేదు.

**మరి, ఈ రామచంద్రుడికి తప్పదు!**

ఈ సమస్యతీరు వేరు.

ఇప్పటికాలం వేరు.

పరిష్కారంకూడ వేరుకాక తప్పదు మరి.

అతను పెళ్ళి చేసుకోవాలనే నిర్ణయాని ఆలస్యంగా నంటేనేమి వచ్చేశాడు.

రావడం జరిగేక - ఆలస్యం లేకుండానే పెళ్ళయింది. పేర్లతో అతని పేచీ ఎన్నడూలేదు కాబట్టి, ఆ అమ్మాయిపేరు రుక్మిణి.

మనిషి దండిగా ఉంది.

ధైర్యంగా, నిబ్బరంగానే ఉంది.

అన్నీ తెలిసిన మనిషిలా కాపురాని వచ్చిన తరువాత. చాలా మామూలుగా ఆ ఇంటి పనులన్నీ చేసుకుపోసాగింది. పిల్లల్ని అసహ్యించుకోలేదు. అనవసర ప్రేమ ప్రదర్శించనూలేదు. వేళకు నీళ్ళు, పాలు చూసింది. మంచి బట్టలు కట్టబెట్టింది.

రామచంద్రం శంకలన్నీ తొలిగిపోయినాయి.

అతని మొహంలో మళ్ళీ నవ్వు ఉదయించింది.

నిశ్చింతగా ఆఫీసుకి వెళ్ళి వస్తున్నాడు.

జీవితమనే మోడు మళ్ళీ కొత్త చివుళ్లు వేసినట్లు తోచిందతనికి.

ఒక "ప్రమోషన్" కూడ వచ్చి. ఆర్థిక పరిస్థితి బాగుపడటం మరింత నిండు నిచ్చింది.

రుక్మిణికి సరదాలెక్కువ.

అందులో సినిమాలంటే మరీ పిచ్చి.

ఒకప్పుడు రామచంద్రం యింగ్లీషు సినిమాలు చాలా ఎక్కువగా చూసేవాడు. ఇప్పుడు చాలా అరుదు.

క్రొత్తలో భార్య మాట తీసెయ్యలేక నాలుగైదు సినిమాలకు తీసుకువెళ్ళేడు. స్వభాషా చిత్రాల మీద మక్కువలేని మనస్తత్వం కావడంవల్ల. తలనొప్పి పీడతో బాధపడి, తర్వాత "రానని" తెగేసి చెప్పాడు.

"పోనీ ప్రక్కింటి వాళ్ళతో వెళ్ళనా?"

ఆలోచించి "నేను, పిల్లలు తిరిగి వచ్చేసరికి ఇంటి దగ్గర వుండాలి. అలాగైతేనే 'మ్యాటనీ'లకు వెళ్ళు.." అన్నాడు.

సంతోషంగా అంగీకరించింది రుక్మిణి.

పిల్లలు బడినుంచి వచ్చేలోగా ఇల్లు చేరేది.

ఒక్కోమాటు ఆలస్యమయితే. అతనే తన వద్దఉన్న "డూప్లికేటు"తో తలుపు


# అనంతా ఫైనాన్స్ కార్పోరేషన్ [రిజిష్టర్డు నెం. 1472]

మండపేట-533 308, తూ॥గో॥జిల్లా, [A. P.]

## రూ. 20,000 లు గెలుపొందండి!

ఆల్ కరెక్టుకు : రూ. 18,000లు; ప్రోత్సాహ బహుమతి : రూ. 2,000లు

● అందరికన్నా ఎక్కువ కూపన్లు పంపినవారికి వరుసగా రూ. 1,000లు; రూ. 500లు: రూ. 300లు; రూ. 200లు [రైటు కాకపోయినా] ప్రోత్సాహ బహుమతులుగా పంచబడును.

★ ప్రవేశ రుసుము : 1 కూపను 0-50 పైసలు; 10 కూపన్లు రూ. 4-00లు.

● ముగింపు తేదీ : 16-2-77 కీ సొల్యూషన్ : 22-2-77 ఆంధ్రజ్యోతి డైలీలో

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|

= 50 రావలెను.

నిబంధనలు : 1] పైన ఇవ్వబడిన ఆధారములోని 9 గళ్ళలోనూ (½, 0 సున్నలను వాడకుండా) వేసిన అంకెలను మరల వేయకుండా 1 నుంచి 20 లోపు మీ ఇష్టం వచ్చిన అంకెలు వేసి కూడిన మొత్తం 50 రావలెను. * ప్రవేశ రుసుము పై విధముగా 'మనియార్డరు' ద్వారా మాత్రమే పంపుతూ సదరు పోస్టాఫీసులో 'మనియార్డరు' కట్టగా ఇచ్చు M. O. రశీదును తమ కూపన్లతోపాటు తప్పక జతపర్చి పంపాలి. 3] మీరు ఎన్ని కూపన్లు పంపుతున్నారో అన్నిటికీ తగ్గ ప్రవేశ రుసుము చెల్లించాలి. తక్కువ చెల్లించరాదు. 4] కూపన్లకు తగ్గ ప్రవేశ రుసుము చెల్లించని, మనియార్డరు కట్టిన రశీదు జతపర్చని, తుడుపులు - కొట్టివేతలుగల, ముగింపు తేదీ దాటిన తర్వాత వచ్చునట్టి కూపన్లు ఈ పోటీకి ఎంతమాత్రమూ పరిశీలించబడవు. * తెల్ల కాగితముపై ఒకరు ఎన్ని [వందలు, వేలు] కూపనులైనా వ్రాసి పంపవచ్చును. [లేదా] మాకు వ్రాసిన అచ్చు కూపన్లు ఉచితంగా పంపగలము. 6] ఒకరు ఎన్ని బహుమతులైనా పొందవచ్చును. 7] స్టేట్ బ్యాంకు లాకర్సులో సీలు చేయబడిన కీ సొల్యూషన్‌లోని ప్రతీ గడిలోని సరిపోలని ప్రతీ అంకె ఒక తప్పుగా లెక్కించబడును. 8] ఒకరి కంటె ఎక్కువ మంది విజేతలున్న బహుమతుల మొత్తం సమంగా పంచబడును. 9] విజేతల లిస్టు, పోటీ నెం. 9 ప్రవేశ పత్రాలకై సొంత చిరునామాగల 25 పైసలు కవరును మీ కూపన్లతో పాటు తప్పక జతపర్చి పంపండి. * మీ కూపన్లు, మనియార్డర్లు ఈ దిగువ అడ్రసుకే పంపండి.

**M/s ANANTHA FINANCE CORPORATION [Poty No-8]**

MANDAPETA-533 308, E. G. Dt., [A. P.]

● ఎక్కువ కూపన్లు సేకరించి పంపుటకు ఆకర్షణీయమైన కమీషన్‌పై భారతావని అంతటా ఏజెంట్లు కావాలి. ఏజెన్సీ వివరాలకై సొంత చిరునామా గల 25 పైసలు కవరును జతచేస్తూ వ్రాయండి.

ఉచితము ! ఉచితము !

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC PHARMACY (AJ)
P.o. Katrisarai (GAYA)

దైవ మిలు REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన బాధతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు

SEALED PACKING 12 & 14 TABLETS AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO. MADRAS-21

300 గుళ్ళు ఉచితం

జర్మన్ మోడల్ పిస్టల్

(లైసెన్సు అవసరంలేదు)




పిల్లైగుళ్ళ పిస్టలు. గట్టివి మరియు తక్షణ ఉరుపు కలది. దొంగల బారినుండి మరియు క్రూరమృగముల బారి నుండి మిమ్ములను రక్షించుకొనుడు. పిక్ నిక్, ప్రయాణం మరియు నాటకం మొ॥ వాటికి ఉపయోగపడుతుంది. జర్మన్ మోడల్ 007 ధర రు. 25/-, లెదర్ కేసు రు. 8/-. 300 గుళ్ల ఉచితం, అదనపు గుళ్ల వందకు రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ ఖర్చులు రు. 8/-. మీ ఆర్డరును ఇంగ్లీషులో ఉన్న మీ పూర్తి చిరునామాతో పంపండి.

PARAGON TRADERS (WAJ)
F-2/1, Krishan Nager, Delhi-110051.

తీసి కాలక్షేపం చేస్తూ కూర్చునేవాడు పిల్లలతో.

ఆ రోజుమాత్రం రుక్మిణి కాస్త అసౌకర్యంగా యిబ్బంది పడేది. రామచంద్రం ఎప్పుడు చూసినా, ఆమె అలంకారాలకేసి, సింగారంకేసీ అయిష్టంగా చూసేవాడు.

అతనికి "సింపుల్"గా ఉండటం యిష్టం.

అయినా సహనంతో అయిష్టాన్ని దిగ మ్రింగేవాడు.

* * *

"మీకో మంచి కబురు చెప్పనా ?" గుండెల్లో తల దూరుస్తూ మురిపెంగా అంది రుక్మిణి.

"ఏమిటి?"

"నేను తల్లిని కాబోతున్నాను."

అతను వెంటనే అటు తిరిగి పడుకున్నాడు.

ఆమె నిర్ఘాంతపోయింది.

ఇదేమిటి?!

"చూడండి మీకు కోపం వచ్చిందికదు! నేను మన పిల్లలిద్దర్నీ సరిగా చూడననేగా మీ భయం ? నేను అందర్లాటి దాన్ననుకుంటున్నారుకదు ? నేనలాంటి గయ్యాళి నేమీ కాదండీ. తల్లిలేని పిల్లలమీద నాకూ జాలి ఉంది."

"ప్లీజ్ రుక్మిణీ! నన్ను కాస్సేపు ప్రశాంతంగా ఉండనీ. కాస్సేపు పశ్చాత్తాప పడితేగానీ, నా మనసు శాంతించదు"

రుక్మిణి ఊరుకుంది.

* * *

"నాగిరెడ్డిగారూ, మొదట్నుంచీ మీరు మా ఫామిలీ డాక్టరుగా ఉన్నారు. చాలాసార్లు ఆపదలనుండీ రక్షించారు. మిమ్మల్నోసాయం అడగటానికి వచ్చాను"

"చెప్పండి" అన్నాడు చల్లని మందహాసంతో.

'అంతకుముందు ఒక ప్రశ్న! మీరు అబార్షన్ చెయ్యడానికిఅయిష్టతచూపుతారా?'

"తప్పకుండా! మిస్టర్ రామచంద్రం, మీకు 'అబార్షన్' అంటే ఏమిటో అర్థమయితే మీరూ నిరసిస్తారు. పాప, పుణ్యాల మాట అటుంచండి. ఒక శరీరానికి దానివల్ల ఎంతో హాని చేస్తున్నట్లు! తన వృత్తి మీద గౌరవం ఉన్న ఏ డాక్టరూ ఈ పని చేయడు. బై దిబై మీరు...."

"క్షమించండి డాక్టరుగారూ! మళ్ళీ కనిపిస్తాను" అంటూ వెళ్ళిపోతున్న అతనికేసి నివ్వెరపోయి చూసేడు నాగిరెడ్డి.

రామచంద్రం చాలాముభావంగా, బాధగా మసలటం గమనించి, రుక్మిణి కూడ చాల అశాంతికి గురయింది.

అతన్తో మాట్లాడాలన్నా భయం కలుగుతోంది.

# కోరిక

కాలము ఎదమీద
ఒక్క దీపము వెలిగిద్దామా?
నిద్రించెడి పుడమి
కణకణమును మేల్కొలుపుదామా?
పాచుట్టు దులిపి కాస్త
కొత్తరంగు పూద్దామా?
పాటలతో ప్రతి అడవిని
తోటగ మార్చేద్దామా?
నడచిన ప్రతి బాట ప్రక్క
పూలను పూయిద్దామా?

ఉర్దూ మూలం : ఫిరాఖ్ గోరఖ్‌పురి

అనువాదం : కాళోజి

---

ఇప్పుడతను వంటరిగానే పడుకుంటున్నాడు.

కొత్తగా సిగరెట్టు త్రాగటం అలవాటు చేసుకున్నాడు.

చీకట్లో కూడ, ఎఱ్ఱగా వెలిగే ఆ నిప్పుకణంకేసి దిగులుగా చూస్తూ, ఎప్పటికో నిద్రపోయేది రుక్మిణి.

రామచంద్రం మంచం దగ్గిర, తెల్లవారితే చాలా సిగిరెట్టుపీక లుండేవి!

* * *

"మీకు మగపిల్లాడు సార్" సిస్టర్ ఎదురొచ్చింది నవ్వుతూ.

"వార్డు"లోకి వెళ్ళేడు.

నాలుగు మంచాలగది. మూడు ఖాళీగా ఉన్నాయి. వెళ్ళి ప్రక్కనఉన్న కుర్చీపీట మీద కూర్చున్నాడు.

"పిల్లాడు చూసారా? అచ్చం ముమ్మూర్తులా మీరే! ఆ కళ్ళు, నోరు, ముక్కు, పాదాలు...." మాతృ సంబంధ మయిన ఉద్వేగంతో, సంబరంతో చెబుతోంది రుక్మిణి.

నిశ్చలంగా పిల్లాడికేసి ఓ నిముషం చూసేడు రామచంద్రం.

ఇటుతిరిగి "నీకు 'ఫ్యామిలీ ప్లానింగ్' ఆపరేషన్ చెయ్యమని చెప్పాను డాక్టరుతో...." అన్నాడు.

ఆమె ఒక్క క్షణం ఆశ్చర్యపోయింది.

"మగవాళ్ళకు తేలికట కదా! మీరు చేయించుకోకూడదూ? నాకు ఆపరేషనంటే చాలా భయం...."

"నేను చేయించుకుని అయిదేళ్ళయింది! తర్వాత రెండేళ్ళు సులోచనతో కాపురం కూడ చేశాను...."

★